# Unit 4 Lesson 3

## విశేషణాలు I

విద్యార్థులందరికీ మా నమస్కారాలు. ఈ నాటి తెలుగు కార్యక్రమానికి స్వాగతం.

తెలుగులో ఐదు ప్రధానమైన భాషాభాగాలు ఉన్నాయని ఇంతకు ముందే తెలుసుకున్నాం.

- పేర్లను తెలిపేది నామవాచకం.
- దానికి బదులుగా వాడేది సర్వనామం.
- పనులను తెలిపేది క్రియ.
- నామవాచకం యొక్క గుణాన్ని, రంగును, ఆకారాన్ని తెలిపేవి విశేషణాలు.

**కింది పదాలను గుర్తించండి:**

౧. చల్లని నీళ్లు.

౨. ఎర్రని కలం.

౩. నల్లని గోడ.

౪. మంచి అమ్మాయి.

**ఇందులో చల్లని, ఎర్రని, నల్లని, మంచి అనే పదాలు విశేషణాలు.**

**అవి నీళ్లు, కలం, గోడ, అమ్మాయి అనే నామవాచకాల గుణాలను, రంగును గురించి చెబుతున్నాయి.**

ఈ కింది పదాలను పరిశీలించండి:

- రాధికా మంచిది.
- రాము తెలివైనవాడు.
- కంసుడు చెడ్డవాడు.
- నది లోతైనది.

ఇందులో మొదటి పదాలు నామవాచకాలు.

తర్వాతి పదాలు ఆ నామవాచకాల గుణాలను సూచించే విశేషణాలు.

పిల్లలారా! ఈ విధంగా విశేషణం నామవాచకం ముందుగానీ, వెనకగానీ ఉండవచ్చు.

అలాగే క్రియలను వర్ణించేవి క్రియా విశేషణాలు.

ఉదా:

- గుర్రం వేగంగా పరుగెత్తుతుంది.
- తాతగారు మెల్లమెల్లగా నడుస్తారు.

పై వాక్యంలో పరుగెత్తు అనే క్రియకు వేగంగా అనే విశేషణం కూర్చబడింది.

ఇంకొన్ని క్రియా విశేషణాలు నేర్చుకోండి!

అందంగా, చక్కగా, ధైర్యంగా — ఇటువంటి విశేషణాలు క్రియల ముందు వాడబడతాయి.

**అభ్యాసం:**

**ఖాళీలను  సరియైన విశేషణాలతో పూరించండి.**

౧. ఆ గులాబి పువ్వు ............. ఉంది.

౨. ఆ ............. అబ్బాయి బడికి వెళ్లడు.

౩. ............. ఆకాశంలో సూర్యుడు ప్రకాశిస్తున్నాడు.

౪. దొంగ ............. గోడ ఎక్కి పారిపోయాడు.

౫. మనం ............. పనులు చేయాలి.

★★★